# అపార్థం

**పెద్దాడ సూర్యనారాయణమూర్తి**

**నా మనసులో తప్పుపని చేస్తున్నానా నేను అన్పించసాగింది. కాని నా సుజాత ఎటువంటిదైవుంటుందో తెలియాలి అది తెలుసుకోవడమెలాగో నాకు తెలీదు. అందుకే రాజు చెప్పినట్లు చేయడమే మంచిది అయినా వాడు నా ప్రాణమిత్రుడు కదా! వాడు నాకు అపకారం తలపెట్టడు ....**

ఎన్నో రోజులనుండి చూస్తున్నానామెను ఎప్పుడూ చూడాలనిపించేంత అందంగా వుంటుంది ఆమె చక్కటి మోము, చిరునవ్వుకే విలయమైన మృదువైన అధరాలు, అందంగా మెరిసే కళ్ళు. సినిమా హీరోయిన్‌లా కాకపోయినా అలాగే వుండే ఆమెను పదేపదే చూడాలనిపిస్తుంది.

ఆమె ప్రతిరోజూ ఇదే సమయానికి ఈ దారిన వెళుతుంటుంది. నేను మొదట్లో మామూలుగా చూస్తుండేవాడిని. కాని ఇప్పుడు నా కాళ్ళు ఈ సమయానికి అప్రయత్నంగా ఇక్కడికే వచ్చి చేరుతున్నాయి.

ఆమె ఒక కంపెనీలో టైపిస్టట! ఆమె పేరు సుజాతట....ఇవీ ఆమెగురించి నాకు మా రాజు చెప్పిన వివరాలు. రాజు, నేను ప్రాణస్నేహితులం. ఒకే కంపెనీలో పనిచేస్తున్నాం. వాడికీ, నాకు ప్రతి విషయంలోనూ వాదప్రతివాదాలు జరుగుతుంటాయి. నేను ఏదైనా ఒకటి అన్నానంటే దాన్ని వాడు 'కాదు' అని అనకమానడు. అలా వాదించుకోవడం మాయిద్దరికీ అలవాటయిపోయింది.

మా ఆఫీసు కూడా అయిదు గంటలకే అయిపోవడంతో, ఆరోజు కూడా అలవాటుగా సరిగ్గా 5 గంటలకు మా కంపెనీముందు వచ్చి నిలబడ్డాను. నాకు తెలియకుండానే నా కళ్ళు ఎదురుచూడసాగాయి సుజాతకై. ఇంతలో రాజు పరిగెత్తుకుంటూ వచ్చి, "ఏమిటిరా! నీకు సుజాత పిచ్చి బాగా పట్టినట్లుంది. ఆ పిచ్చిలో నన్నే మరిచిపోతున్నావు" అంటూ కళ్ళజోడు సర్దుకుంటూ తనూ చూడసాగాడు.

"ఏరా! ఆ అమ్మాయి ప్రతిరోజూ మనం ఇలా నిలబడితే, 'బీట్ కొడుతున్నారు వీళ్ళు అమ్మాయిలకోసం. వీళ్ళకేం పనిలేనట్టుంది' అని అనుకొంటుందేమోరా!" అని, నన్ను గురించి ఆమె ఇలానే భావించి వుంటుందేమో అనే ఉద్దేశ్యంతో అనుమానంగా అడిగాను రాజును.

"ఏడిశావ్‌రా! అసలు ఆ అమ్మాయి వంచిన తల ఎత్తకుండానే పోతోంది. అలా ఏమీ అనుకోదులే. అయినా ఉద్యోగంచేసే ఆడవాళ్ళని నమ్మకూడదు" అన్నాడు.

ఇంతలో సుజాత మెల్లగా నడిచి వస్తోంది. నేను తనివితీరా చూస్తున్నాను. ఆమెని మొదట చూసినపుడే ఎంతో సదభిప్రాయం, ప్రేమ కలిగాయి మామీద.

సుజాత కూడా ఒకసారి తలెత్తి చూసింది నన్ను. మా కళ్ళు కలిసాయి. కాని వెంటనే నేను తల దించేసుకున్నాను. ఆమె కూడ. ప్రక్కనేవున్న రాజు మా యిద్దరికేసి విచిత్రంగా చూడసాగాడు. ఇది ప్రతిరోజు జరుగుతూనే వుంది.

'సుజాతమీద ప్రేమభావం ఏర్పడింది. ఆమెతో మాట్లాడాలనిపించింది. ఏమి చేసినటో చెప్పాలనిపించింది. కాని ఎలా? ఏమనుకుంటుందో? ఆమె రోడ్డుమీద ఎవరితోనైనా మాట్లాడినట్లైనా కన్పించలేదింతవరకూ! ఆమెతో పరిచయం కలగడం ఎలా?'

ఇవే ఆలోచనలతో రాత్రి పదకొండు అయింది. అలా ఆలోచిస్తూనే మధురమయిన కలలుకంటూ నిద్రపోయానా రాత్రి.

* * *

'పేరు సూర్యం. బాగుంది. రూపు ఫర్వాలేదు. ప్రతిరోజూ తనకోసం చూసే అతను ఏ ఒక్కరోజైనా కనబడకపోతే నా కళ్ళు చెప్పకుండానే అతనికోసం వెదుకుతున్నాయి. దీని భావమేమి తిరుమలేశ దీన్నే ప్రేమ అంటారేమో!' ఇలా సాగిపోతున్నాయి సుజాత ఆలోచనలు. తన ఇంట్లో పడక కుర్చీలో కూర్చుని ప్రతిరోజూ ఇలా ఆలోచించడం అలవాటయ్యింది సుజాతకి.

'ప్రతిరోజూ నాకోసం ఎదురుచూసే అతను అందరిలాంటివాడేనా? కాదు. ఆ కళ్ళలో అమాయకత్వం చూస్తే అలా అనుకోవాలనిపించటంలేదు. తనకి ఆయనలో ఏదో ఆకర్షణ వుంది. అతనిపై తనకి మక్కువ వుంది. అతనిపై వున్న ప్రేమను వ్యక్తం చేయడం ఎలా? ఎలాగైనా సూర్యంతో మాట్లాడాలి. మగవాడైన అతనే ధైర్యం చెయ్యకపోతే తను ఎలా ధైర్యం చేసేది? ఏది ఏమైనా అతనితో మాట్లాడాలి. తన ప్రేమని తెలియజెయ్యాలి?'

ఇలా సాగే ఆలోచనలన్నీ డైరీతో చెప్పు



కుంటూ నిద్రాదేవి ఒడిలోకి చేరింది సైకిస్టు సుజాత.

•  •  •

ప్రతిరోజూలాగానే సాయంత్రం అయిదు కావడం, నేను నా ప్రక్కన రాజు నుంచుని ఎదురుచూడడం జరుగుతున్న సమయంలో—

"ఒరే, రాజూ ఈరోజు ఏమైనా సరే సుజాతతో మాటాడాలనుకొంటున్నానురా. ఏమీ అనదుగదా! కాస్త ధైర్యం చెప్పరా నాకు" అన్న నా మాటలు విని,

"ఏమీ భయంలేదురా! ఉద్యోగం చేసే ఆడవాళ్ళు అంతటి పతివ్రతలేం కాదులే పరాయి మగాడితో కూడా మాట్లాడకుండా ఉండటానికి. అయినా నీ వెనకాల నేనుంటాగా! నువ్వు మాట్లాడు" అన్నాడు రాజు.

"వద్దురా బాబు నువ్వు ఇక్కడే ఉండు. నేను మాట్లాడి వస్తానులే. వస్తోందిరా" అంటూ అటే వస్తున్న సుజాతవైపు బయలుదేరాను.

ప్రతి రోజూలాగానే ఇద్దరి కళ్ళు విప్పేసుకొన్నాయి. దగ్గరికెళ్ళాను.

"ఏమండీ ...."

ఇద్దరి నోటిలోంచి ఒకేసారి వచ్చింది మాట.

"ఏమండీ. నాపేరు సూర్యం. మీతో పరిచయం చేసుకోవాలనిపించింది. అందుకే...." అని నేనంటూంటే మధ్యలోనే ఆమె అందుకొంది.

"నేను కూడ మిమ్మల్ని" పలకరించింది నవ్వుతూ.

నాక్కొంచెం ధైర్యం వచ్చింది. నేనూ నవ్వాను తృప్తిగా.

ఆపైన ఇద్దరం ఒకళ్ళకొకళ్ళం పూర్తి పరిచయాలు తెలియజేసుకోవడం జరిగింది.

అప్పటినుంచి ప్రతిరోజు నేను ఆమెను కలుసుకోవడం. కలుసుకొని ఆమెను బస్ స్టేజి వరకూ తీసుకువెళ్ళి దిగబెట్టడం, ఇద్దరం క్లోజ్‌గా మాట్లాడుకోవడం జరుగుతూ ఉంది.

ఇలా జరుగుతున్న ఒకరోజున.

"ఒరే! ఆడవాళ్ళని నమ్మకూడదు. అందులో ఉద్యోగం చేసే వాళ్ళని మరీను" అన్నాడు రాజు.

"ఏం! వాళ్ళ తప్పు ఏముంది? ఎందుకు నమ్మకూడదు" నా ప్రశ్న.

ఉద్యోగం చేయడం అంటే ఓ ఆఫీసరు క్రింద పనిచేయడం అటువంటప్పుడు ఆ ఆఫీసరు చెప్పినట్లు చేయాలా?" అడిగాడు రాజు.

"చేయాలి"

"ఒకవేళ చెయ్యనందనుకో. ఉద్యోగం లోంచి డిస్మిస్ ఆర్డరు తయారు. దీని బదులు ఆఫీసరుకి అనుగుణంగా నడుచుకొంటే అన్ని విధాలా మంచిది కదా. అంచేత నా అభిప్రాయం ప్రకారం ఉద్యోగంచేసే ఆడవాళ్ళలో నూటికి ఏభై మంది చెడిపోయినవాళ్ళే ఉంటారురా!" అన్నా రాజుతో.

"ఛ ఛ మరీ అన్యాయం. మన కళ్ళతో చూడకుండా ఏమీ అనకూడదురా!"

"కళ్ళతో చూడకుండా, చెవులతో విన్నంత మాత్రాన కోర్టులు శిక్షలు విధించడం లేదా? అటువంటిదేమిలేదు. నిప్పు లేనిదే పొగ రాదు. అంచేత నీ సుజాత ఎటువంటిదో పూర్తిగా తెలుసుకొని మరీ పూర్తి ప్రేమాయణంలోకి దిగు. అంతేగాని ప్రేమించి మోసపోకు. ఇదీ నేను స్నేహితుడిగా నీకిచ్చే

సలహా !" అంటూ ముగించాడు రాజు....

రాజు చెప్పింది సమంజసమే అనిపించింది. కాని.........

సుజాత కూడ అంటిలాంటిదేనా ? ఆమె ఎటువంటిదో తెలుసుకోవడం ఎలా ! ఆమె మాటలు తేనే మాటలు. అటువంటి మాటల్లో కల్మషం ఉంటుందా ? అటువంటప్పుడు ఆమె ఎటువంటిదో తెలుసుకోవడం ఎలా ? అనే ప్రశ్న ఎదురయ్యింది నాకు. దీన్నికూడ వాడినే అడిగితే మంచిది అని రాజు నిదే ప్రశ్న వేశాను ఎలా ? అని.

"ఏముంది. వాళ్ళ కంపెనీలో ఎవరిద్వారానైనా మెల్లగా ఎంక్వయిరీ చెయ్యాలి. వాళ్ళ ఆఫీసరు ఎటువంటివాడు ? ఆఫీసు స్టాఫ్ ఎటువంటివాళ్ళు? ఈమె స్వభావం ఎటువంటిది?" అని

"అలాగే. అదెంతసేపు ?" అన్నా నాతో.

"అయినా ఏమీ తెలీయలేదనుకో, నీవే ఆమెని పరీక్షించాలి" అన్నాడు రాజు.

నాకు మతిపోయింది.

"నేను పరీక్షించడమేమిటిరా ? వివరంగా ఏం చేయాలో చెప్పి ఏడవరా" అన్నాను వాడితో.

"నీకు ఏమీ తెలీదు. అన్నీ వివరంగా చెప్పాలి ఇంత బుద్ధావతారంలా ఉంటే కష్టంరా. ఇలారా చెబుతా" అంటూ పార్కులోకి తీసుకెళ్ళి, ఒకమూల కుర్చోబెట్టి, చెప్పటం ప్రారంభించాడు.

* * *

"హలో సుజాతా !"

"హలో ! మీకోసమే చూస్తున్నానండి. ఇంకా కనిపించలేదేసూర్యంగారు అనుకుంటూ" అంది.

"ఇదిగో ఇప్పుడు కనిపించాంగా ! అన్నట్లు 'ద బెస్ట్ ఆఫ్ లవ్' అనే ఇంగ్లీషు పిక్చరుకి రెండు టిక్కెట్లు అడ్వాన్స్ బుకింగ్ చేయించాను. మీరు రెండు గంటలకల్లా పర్మిషన్ తీసుకొని మా ఆఫీసు దగ్గరికి వచ్చేయండి. సరిగ్గా రెండు గంటలకి నేను బయటే ఉంటాను." అన్నాను.

ఇంతలో ఆమె తటపటాయిస్తూ ఉంటేగా "తప్పకుండా వస్తారుకదూ ! ప్లీజ్" అన్నా నాతో

"ఓ.కె అలాగే. రెండు గంటలకి మీ ఆఫీసు బయటే ఉండండి. అని చెప్పి ఆఫీసుకి వెళ్ళిపోయింది.

రెండు గంటలకల్లా నేను మా ఆఫీసు బయటకువచ్చి నుంచున్నాను. అయిదు నిముషాల్లో సుజాత వచ్చేసింది. ఇద్దరం కలిసి ఆటోలో పిక్చర్ కి వెళ్ళాము.

అది సెక్స్ పిక్చర్.. కావాలనే అటువంటి పిక్చర్ కి తీసుకొచ్చానామెను, అడ్వాన్స్ బుకింగ్ చేయించాను అనే అబద్ధంతో.

పిక్చర్ వచ్చి చాలా రోజులయినట్లుంది హాలంతా పలచగా ఉంది అక్కడక్కడ మనుషులతో. మేము ఒక మూలగా సీట్లు చూసుకొని కూర్చున్నాము.

"హాలంతా ఖాళీగావుంది. అడ్వాన్స్ బుకింగ్ అన్నారేమిటి?" అంటూ ప్రశ్నించింది సుజాత.

"సారీ. మీరు డెరెక్టుగా రమ్మంటే రారేమోనని మనకోసమే అడ్వాన్స్ బుకింగ్ చేయించానంటే మీరు తప్పక వస్తారని అలా అన్నాను." అన్నాను.

ఇంతలో పిక్చర్ మొదలవటంతో సుజాత ఇంకేమీ మాటాడే అవకాశం కలుగలేదు.

పిక్చరు మధ్యలో సుజాత కాలుమీద కాలు వేశాను. ఏమీ అనలేదు. ఓహో వండర్ ఫుల్ అంటూ మీద చేయివేశాను మృదువుగా తప్పించ ప్రయత్నించబోయింది. మళ్ళీ ఏమనుకొన్నదో ఏమో ఏమీ అనలేదు.

అలాగే పిక్చర్ పూర్తి అయిపోయిన తరువాత

"మా రూము ఇక్కడికి దగ్గరే. చూసి పోదురుగాని రండి" అన్నా నాతో

"లేదండి. ఇంటి దగ్గర పనిఉంది. వెళ్ళిపోవాలి" అంటూ "మళ్ళీ ఎప్పుడైనా వస్తాలెండి" అంది సుజాత.

"ఇంత దూరం వచ్చి మా రూము చూడకుండానే వెళ్ళిపోతారా ? ఒక్కసారి రండి. మళ్ళీ వెంటనే మిమ్మల్ని మీ ఇంటికి చేర్చే బాధ్యతనాది. సరేనా. రండి" అంటూ చేయి పట్టుకొన్నాను.

చేయి విడిపించుకొని "పరేపదండి" అంటూ నడవసాగింది

దారి మధ్యలో కొన్ని ద్రాక్షపళ్ళు కొన్నాను. ముభావంగా నడవసాగింది సుజాత.

నా రూమువద్దకు తీసుకొనివెళ్ళి తాళం తీసి 'రా ! సుజాతా లోపలికి' అని ఆహ్వానించాను

నా మనసులో తప్పుపని చేస్తున్నానానేను అనిపించసాగింది. కాని నా సుజాత ఎటువంటిదై ఉంటుందో తెలియాలి అది తెలుసు



## కీర్తి

ప్రఖ్యాత చిత్రకారుడు వామన్ కుమార్ చిత్రప్రదర్శన జరుగుతోంది.

అదేమిటండీ.... ఆంజనేయుడికి తోక లేదు...." ఆశ్చర్యంగా అన్నాడు అమరేంద్ర.

"కత్తీ ఆహారం తిన్న స్వామివారు అని క్రింద రాశారుగా...." చెప్పాడు సురేంద్ర.

-ఎమ్. నరసింహారావు (హైద్రాబాద్)

## మెదడు.

RAM SHANKAR





**ఒక్కా ?**

"కదిలావంటే కాల్చిపారేస్తా" ఆ సొమ్మంతా అక్కడపెట్టు...." ఇంట్లో దూరిన దొంగను రివాల్వరుతో బెదిరించాడు నాగేంద్ర.

"అంతా ఇక్కడే పెట్టేస్తే మీకే చిక్కు. ఇందులో సగం పొరుగింటి వారిది...." అన్నాడు దొంగ.

-సిరిసిల్లా రశీద్ (దోమకొండ)

కోవడం ఎలాగో నాకు తెలీదు. అందుకే రాజు చెప్పినట్టు చేయడమే మంచిది. అయినా వాడు నా ప్రాణ మిత్రుడుగదా వాడు నాకు అపకారం తలపెట్టడు. వాడు నాకంటె సీనియర్ అన్ని విషయాలో.

"మీ రూము చాలబాగుందండి" అంది రూమంతా కలయచూస్తూ.

"కూర్చోండి" అని మంచం చూపించి" మా రూములో కుర్చీలు రెండుండేవి కాని పక్కింటివాళ్లింట్లో ఏదో శుభకార్యం జరిగితే పట్టుకెళ్ళారు." అని ద్రాక్షపళ్ళు కడిగి స్టీలు పళ్ళెంలోవేసి పట్టుకొనివచ్చి ముందరుంచి "తీసుకోండి" అన్నాను.

"మరో" అంది. అంటూనే "మీరు నిలబడే ఉన్నారు." అన్న సుజాతతో "పర్వాలేదు మీరుండి" అంటూ నేను మంచానికొక ప్రక్కగా కూర్చుని ఆమెనే చూడసాగాను.

ద్రాక్షపళ్ళు తింటూ అక్కడున్న పుస్తకం తిరగేస్తూ అప్పుడప్పుడు బయటకు చూస్తోంది కిటికీలోంచి.

'అమాయకురాలిగా కనిపించే ఈమెనా నేను పరీక్షించేది' అనిపించింది నా మనసులో. అయినా నా ప్రేమ సామ్రాజ్యాన్ని ఏలే మహారాణి పవిత్రమైనదై, ఏకపతిని నమ్మేదై ఉండాలి అది తెలియాలంటే మా రాజు చెప్పిన ప్లాను అమలు జరపాల్సి వస్తోంది.

"మీరు తినడమే లేదు" అంది సుజాత నా ఆలోచనలను చెరిపేస్తూ.

"ఆఁ తింటాను మీరు తీసుకోండి" అంటూ రెండు పళ్ళు తీసుకొని కొద్దిగా తలుపులు చేరవేసివచ్చి బట్టలు మార్చుకొంటున్న నన్ను చూసి

"మీరు మళ్ళీ బయటికి రారా! నన్ను బస్సు ఎక్కించడానికి" అనుమానంగా అంది సుజాత.

"బట్టలు మార్చుకొంటే రానని ఎక్కడ రాసి ఉంది. బస్‌స్టేజీ ఇక్కడికి దగ్గరే. లుంగీ మీదే తిరుగుతుంటాను ఇంటికొచ్చేస్తే" అంటూ లుంగీ కట్టుకొని మళ్ళీ మంచం దగ్గరికి వచ్చి సుజాతకు కొద్దిగా దగ్గరగా కూర్చొన్నాను.

మెల్లిగా చేయి పట్టుకొన్నాను ఆశ్చర్యపోయి విడిలించబోయింది. మళ్ళీ ఏమనుకొందో "అబ్బ వదలండి" అంది సుతారంగా విడిపించుకొంటూ.

అలా ఇష్టాయిష్టాలతోనే సుజాతను నేను లొంగదీసుకొన్నాను. లొంగిందికూడ. తర్వాత కాస్సేపటివరకు సిగ్గుతోకుంచించుకు పోయామిద్దరమూ.

కొద్దిసేపైన తర్వాత బస్సుస్టేజి దగ్గరికి తీసుకొచ్చి వాళ్ళింటి దగ్గరకెళ్ళే బస్సు ఎక్కించి పంపేశాను.

* * *

జరిగినదంతా రాజుతో చెప్పాలని మరునాడు ఉదయమే రాజుని కలుసుకొని ఏకాంత ప్రదేశంలోకి తీసుకెళ్ళి జరిగినదంతా వివరంగా చెప్పాను. రాజు నేను చెప్పినదంతా విని ప్రతి పాయింటునీ విమర్శించి ఆఖరికి నన్ను సుజాతకో ఉత్తరం వ్రాయమన్నాడు.

వాడు చెప్పిన విమర్శలన్నీ సమంజసంగానే నాకు తోచడంతో ఒక లేఖ వ్రాసి పోష్టు చేశాను.

ఇన్నాళ్ళ ప్రియమైన సుజాతకు,

ప్రతివాడు తను ప్రేమించే వనిత పవిత్రమైనదిగా, తన్నే నమ్మేదిగా ఉండాలని కోరుకొంటాడు. అది సహజం.


ప్రేమించే వయసులో ప్రేమించి, ఆ ప్రేమ అనే పొరలో తన ప్రేయసి ఎటువంటిదో ఆలోచించకుండా పెళ్ళి చేసుకొని జీవితమంతా నరకం చేసుకొని కృశించే వాళ్ళెందరో ఉన్నారు. అందుకే నేను ముందుగానే, నేను ప్రేమించే పడతి ఎటువంటిదో తెలుసుకోవాలనుకొన్నాను.

ప్రేమ అనేది అనుకోకుండా కలిగే భావమే అయినా దాన్నికూడా సరియైన పరిధిలో ఎంచుకొని ఉంచినపుడే ఆ ప్రేమ కలకాలం నిలుస్తుంది, జీవిస్తుంది అని నా అభిప్రాయం.

నీవు నేను సినిమాకి రమ్మంటే వచ్చావు అది తప్పు అని నేలనను. కాని సినిమా హాలులో కావాలని నీకాలు తొక్కి, నీ ఒంటి మీద చేయి వేసినపుడే నన్ను నీవు మందలించి ఉంటే నిన్ను రూముకు తీసుకెళ్ళేంత ధైర్యం నాకుండేదా ?!

నా రూముకువచ్చావు. అది తప్పని నేననలు అనలేను. కాని ఎంత ప్రేమించిన వాడైనా, ప్రేమిస్తున్నానని చెప్పిన వాడయినా ఆడదానికి శీలం ముఖ్యం అని నీవు తెలుసుకొని నన్ను హెచ్చరించి, తరువాత నాకు లొంగకుండా ఉండేదానివి.

ఈ చిరకాల పరిచయుతోనే నీవు నాకు లొంగిపోతే ఇంతకుముందు ఎంతో కాలం పరిచయం ఉండ ప్రేమించినట్టు నటించిన,






లేదా ప్రేమించిన వ్యక్తికి లొంగిపోలేదని నాకు నమ్మకం ఏమిటి?

బహుశ నీవు నన్ను మోసకారుడిగా పరిగణించి ఉండవచ్చు ఇప్పుడు కాని ఇప్పుడూ నీ మీద ప్రేమ ఉంది కాని ప్రేమ నే అనుమానించిన వ్యక్తిని, పెళ్ళిదాకాపోతే అనుమానించకుండా ఉండలేనని నీకూ తెలుసు. నీవు నాకు లొంగి ఉండకుంటే నీ పవిత్రతకు సంతసించి నీకీ ఉత్తరం వ్రాసి ఉండే వాడిని కాను.

కాబట్టి ఇంతటితో ఈ ఉత్తరానికి, మన స్నేహానికి, ప్రేమకీ ముగింపు చేస్తున్నాను.

ఇట్లు,
నీ దృష్టిలో మోసగాడైన,
సూర్యం

నేను నా ఉత్తరం పోస్టుచేసిన నాల్గో రోజున నాకో ఉత్తరం వచ్చింది. ఉత్తరం సుజాతనుంచే అయి ఉంటుందనే నా ఊహ కరక్టే అయింది. ఉత్తరం చదివి నిశ్చేష్టుడనయ్యాను.

ప్రియమైన సూర్యంగారికి,

మీరు నన్ను ఇంతలా అపార్థం చేసుకొంటారని ఎన్నడూ ఊహించలేను. ఊహించనివే జరుగుతుండడం సహజం.

మగవాడు ఎందర్నో ప్రేమిస్తాడేమో లేక ప్రేమించగలడేమోగానీ, ఆడది ఒకరికే మనసుని ఇస్తుంది. ప్రేమిస్తుంది. అలాగే నేను ఇప్పటివరకు ఎవ్వరినీ ప్రేమించలేదు. ఎందరో నన్ను ప్రేమించామన్నారు కాని నాకు ప్రేమ భావం వాళ్ళపై కలగలేదు కాని మిమ్మల్ని చూస్తూనే ఆ భావం కలిగింది అది నా మొదటి తప్పు.

నేను మిమ్మల్ని ఒక స్నేహితుడిగా గౌరవించి మీతో సినిమాకి వచ్చాను తర్వాత మీరు కాలు తొక్కినా, ఒంటిపై చేయివేసినా వెంటనే తీసేద్దామనుకొన్నాను కాని నేనిష్టమైన, నా కిష్టమైన వ్యక్తి అనే భావం రావడంతో ఏమీ అనకుండా ఊరుకున్నాను.

మీ రూముకి రావడంలో నాకు తప్పేమీ అనిపించలేదు. తర్వాత నను లొంగదీసుకోవడానికి ప్రయత్నించినప్పుడు వ్యతిరేకిద్దామనుకొన్నాను కాని నా మనసు, హృదయం మీదే అయినప్పుడు శరీరం మాత్రం మీది కాదా అని, మీ ప్రేమ అవసరం లేనిపోయిన తిరాత ఏంత ఉత్తమురాలైనదిగాదనే నమ్మకం నాకు ఉండడంవల్ల అప్పుడు నా శీలాన్ని అర్పించాను. అది నా రెండవ తప్పు.



క్లీనింగ్

అగ్రహారంలో ఒకాయన కొత్తగా డ్రైక్లీనింగ్ షాపు పెట్టాడు. ఆయన తయారుచేసిన రేట్ల వివరాలు ఇలా వున్నాయి.

| | |
|---|---|
| పట్టు తాపితా | నాలుగురూపాయలు |
| పట్టుచీర | అయిదురూపాయలు |
| ఉత్తరీయం | మూడురూపాయలు |
| అడికట్టు పంచె | మూడున్నర |
| కౌపీనం | రెండురూపాయలు |
| కాషాయవస్త్రం | రెండున్నర |
| జంధ్యం | రూపాయి |
| పట్టు మొలత్రాడు | అర్థరూపాయి |
| అంగవస్త్రం | రూపాయిన్నర |

గమనిక : మడి బట్టలకు స్పెషల్ ఛార్జీలు అదనం.

ఎస్. లక్ష్మి (వైజాగ్)

మిమ్మల్ని మనసారా ప్రేమించాను గనుక, మీ మీద గట్టి నమ్మకం ఉండడంవల్ల లొంగాను. మిగిలిన వారెవరైనా ప్రయత్నించి ఉంటే ప్రళయకాళీస్వరూపం నాలో చూసి ఉండేవారు.

నన్ను ప్రేమించిన, నేను ప్రేమించిన మీరే అనుమానం వచ్చినపుడు, మన స్నేహానికి, ప్రేమకు స్వస్తిచెప్పినపుడు ఇప్పుడు నేను మీ ఎదుట దోషిగా నిలబడటం ఇష్టంలేక వేరే చోటికి ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వెళ్ళిపోతున్నాను.

ఇట్లు
ఇంకొకరికి మనసు, తనువు
అర్పించలేని,
సుజాత

సుజాత నాకు లొంగకపోతే, తనను ఇంతలా ప్రేమించే మరియు తను ప్రేమించే మగాడికే తన శీలాన్ని అర్పించడానికి వెనుకాడిందంటే ఆమె ఖచ్చితంగా పవిత్రురాలు అని, లేకపోతే అందరికీ లొంగిపోతే అపవిత్రురాలు అని రాజు చెప్పిన సలహా పాటించడం ఇలా అపార్థానికి దారి తీసిందనే సత్యం నా మదిలో మెదలేసరికి, నా సుజాతకు నేనుచేసిన మోసానికి చాల సిగ్గు చెంది, మళ్ళీ, పెన్ను, కాగితం తీసాను వెంటనే సుజాతకు రిప్లై వ్రాయాలని.